www.dainamicnews.com

# డైనమిక్

ప్రజల కోసం - ప్రగతి కోసం

dianamicnews Tv
dianamicnews.epaper.com

నల్లగొండ | సంపుటి : 1 | సంచిక :2 | పేజీలు : 4 | ఎడిటర్ : పరమేష్ | ఆదివారం 12 అక్టోబర్ 2025 | వెల : 4/-



## వరంగల్, నల్గొండలో ఇంక్యూబేషన్ కేంద్రాలు

- ‘టీ-హబ్’ తరహాలో ఏర్పాటు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం
- ‘ఫార్మసీ ఆఫ్ పర్పస్’గా తెలంగాణను మార్చాలన్నదే మా సంకల్పం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- తెలంగాణ ను ఫార్మా,ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతాం
- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్

తెలంగాణను “ఇన్నోవేషన్ హబ్” గా మార్చాలన్నదే తమ సంకల్పమని, వరంగల్, నల్గొండలోనూ టీ-హబ్ తరహాలో ఇంక్యూబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లుగా వివరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న ‘కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని’ గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను - మిగతా3లో

## ఐకానిక్ బిల్డింగ్‌గా

# టీ స్క్వేర్

- ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి
- ఏఐ హబ్,టీ స్క్వేర్ పైన సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- టీ స్క్వేర్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి
- పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- టీ స్క్వేర్ లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్

టీ స్క్వేర్ భవనం అనేది ఐకానిక్ బిల్డింగ్‌లా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. దీనికి సంబంధించి నవంబర్ నెల చివరి నుంచి పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. ఈరోజు(శనివారం, అక్టోబర్ 11వ తేదీ) ఐసీసీలో ఏఐ హబ్ టీ స్క్వేర్ పై సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రి శ్రీధర్‌బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజేఐఐసీ ఎండీ శశాంక, - మిగతా3లో

## ‘నేనెప్పుడూ అలా అనలేదు’

మీడియాపై డీకే శివకుమార్ సీరియస్

నేను ముఖ్యమంత్రిని అయ్యే సమయం దగ్గరపడుతోంది అని నేను ఎక్కడా అనలేదు

కొంత మంది నేను సీఎం కావాలి అంటూ నినాదాలు చేస్తూ హడావిడి చేస్తున్నారు

కానీ, నా తలరాత ఏంటో నాకు తెలుసు. నాకేం తొందరలేదు

## వ్యవసాయ ఎగుమతులు రెట్టింపు



- రైతుల శ్రేయస్సు కోసం లెక్కలేనన్ని సంస్కరణలు తెచ్చాం
- రైతులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం చేసేందేమీ లేదు
- 2004 నుంచి 2014 వరకూ యూపీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది
- గత 11 ఏళ్లుగా రైతుల అభివృద్ధి, స్వయం సమృద్ధికి ఎన్నో చర్యలు తీసుకుంది
- రైతుల ఆదాయం పెంచేందుకు, పంటల సాగు వ్యయం తగ్గించేందుకు గత పదేళ్లుగా ఎన్డీయే ప్రభుత్వం ఎరువులపై రూ.13 లక్షల కోట్ల సబ్సిడీ ఇచ్చింది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## బీహార్‌లో 100 స్థానాల్లో పోటీకి ఎంఐఎం సిద్ధం!



- గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదురెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నాం
- రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యం
- మా సత్తాను ప్రత్యర్థులకు చూపిస్తాం.. మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు”

## బనకచర్ల డీపీఆర్ అప్రైజల్‌పై సీఎం ఎందుకు స్పందించడం లేదు?

- 463 టీఎంసీలు నీళ్లు గోదావరి నుండి కృష్ణా నదికి ఆంధ్రప్రదేశ్ మళ్లిస్తుంది
- మేము ఆల్మట్టిలో 112 టీఎంసీలు ఆపుకుంటామని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది.
- ఏపీ 463 టీఎంసీల నీళ్లు మళ్లిస్తే నేను మీద 112 టీఎంసీలు ఆపుకుంటా అని కర్ణాటక అంటుంది
- నేను 74 టీఎంసీలు ఆపుకుంటా అని మహారాష్ట్ర అంటుంది.
- మన దేశంలో సెంట్రల్ వాటర్ కమిషన్ నిబంధనలు, రాజ్యాంగం పరంగా వరద జలాల మీద డీపీఆర్ అప్రైజల్ జరగదు




హైదరాబాద్

బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకించడం లేదు..? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. బనకచర్ల డీపీఆర్ అప్రైజల్‌పై సీఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదని హరీశ్‌రావు నిలదీశారు. బనకచర్ల ప్రాజెక్టుపై హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్ టెక్నో ఎకనమిక్ అప్రైజల్ ప్రాసెస్ కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ లేఖ రాశారు. 20 రోజుల కింద సీఆర్ పాటిల్ ఈ లేఖ రాసినా రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు - మిగతా3లో



## అరట్టై వాడండి..

- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- వాట్సప్ అకౌంట్ పునరుద్ధరణకు సంబంధించి సుప్రీంకోర్టులో ఓ పిటిషన్
- వాట్సప్ లేకపోతే ఏం.. అరట్టై వాడొచ్చు కదా
- వాట్సప్ యాక్సెస్ ఉండటం ప్రాథమిక హక్కు ఎలా అవుతుంది?
- కమ్యూనికేషన్ కోసం ఇతర యాప్‌లు కూడా ఉన్నాయి.. వాటిని ఉపయోగించొచ్చు!

## ఎలా ముందుకెళ్దాం..

# ఏం చేద్దాం!

- ఈ నెల 15న కేబినెట్ భేటీ..
- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తెచ్చిన జీవోలను హైకోర్టు రద్దు చేసింది.
- 50శాతం రిజర్వేషన్ల పరిమితిని పాటించాలని, పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని సూచన
- ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పుపై చర్చించడానికి వేయడానికి ఈ నెల 15న కేబినెట్ సమావేశం
- స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుపై కేబినెట్ ప్రధాన చర్చ
- హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఉన్న మార్గాలేంటీ అనే అంశంపై చర్చించనున్న కేబినెట్



హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల అంశం రోజుకో మలుపు తిరుగుతోంది. ప్రభుత్వం రిజర్వేషన్లకు సంబంధించి స్పెషల్ జీవోలు తీసుకొచ్చి ఎన్నికలకు సిద్ధమైంది. అటు ఎన్నికల సంఘం సైతం షెడ్యూల్‌తో పాటు నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అంతా ఎన్నికల మోడ్‌లోకి వెళ్లిన వేళ హైకోర్టు ప్రభుత్వానికి బిగ్ షాక్ ఇచ్చింది. రిజర్వేషన్లను నిలిపివేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. దీంతో హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం ఏ విధంగా ముందుగా సాగుతుందనే ఆసక్తి అందరిలో నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ నెల 15న తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుపై కేబినెట్ ప్రధానంగా చర్చించనుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఉన్న మార్గాలేంటీ అనే అంశంపై చర్చించనున్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశంపై సుప్రీం కోర్టులో పోరాడేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. సుప్రీంలో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయాలని నిర్ణయించింది. కాగా పాత విధానంలో - మిగతా3లో

# జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ నరసింహ సమీక్ష

## దర్యాప్తులో నైపుణ్యం ప్రజల మద్దతుతో ఆధునిక పోలీసింగ్







డైనమిక్, సూర్యాపేట బ్యూరో,
సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు ఎస్పీ నరసింహ ఐపీఎస్ డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేసుల దర్యాప్తు, సాంకేతిక వినియోగం, పోలీసు సిబ్బంది సంక్షేమం, రౌడీషీటర్లు %-% ట్రబుల్ మేకర్స్‌పై నిఘా వంటి అంశాలపై సమగ్ర చర్చ జరిగింది.

**ప్రజల మద్దతుతోనే ఆధునిక పోలీసింగ్ విజయవంతం**

ప్రజల మద్దతుతోనే ఆధునిక పోలీసింగ్ విజయవంతం అవుతుందని ఎస్పీ నరసింహ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీసు విభాగం ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన, పారదర్శకమైన సేవలను అందించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఇందుకోసం పోలీస్ శాఖ అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తోందన్నారు.

**దర్యాప్తులో నైపుణ్యానికి ప్రాధాన్యం**

ప్రతి కేసును త్వరితగతిన, నైపుణ్యంతో విచారించాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు.




**రౌడీషీటర్లు, దౌర్జన్యాలపై కఠిన చర్యలు**

ప్రజలను బెదిరించే, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. రౌడీ షీటర్లను, ట్రబుల్ మేకర్లను జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణలో ఉంచామని, వారి కదలికలను డిజిటల్ జియో ట్యాగింగ్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు.

**ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి**

పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి ఫిర్యాదుదారుని విశ్వాసాన్ని గెలుచుకోవాలని సూచించారు. కిందిస్థాయి నుండి పైస్థాయి వరకు ప్రతి ఒక్కరు ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేయాలని అన్నారు.

**సీసీ కెమెరాలకు ప్రాధాన్యం %-% రోడ్డు భద్రతపై అవగాహన**

ప్రజల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు అత్యంత ముఖ్యమని, జిల్లా వ్యాప్తంగా మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేయడానికి కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సైబర్ మోసాల పట్ల ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు.

**గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు**

సమాజంలో గంజాయి ఒక ప్రమాదకర మత్తు పదార్థంగా మారిందని, దానిని క్షేత్రస్థాయిలో నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**సమీక్షలో పాల్గొన్న అధికారులు**

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్నకుమార్, రవి, నరసింహాచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్, వెంకటయ్య, నాగేశ్వరరావు, శివశంకర్, రామకృష్ణారెడ్డి, చరమందరాజు, ఐటి టెక్నాలజీ ఆర్ఎస్ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిమెంట్స్ ఫ్యాక్టరీ వద్ద రైతుల ధర్నా

## రైతులను మోసం చేసిన యాజమాన్యంపై ఆవేదన – ఉద్యోగ హామీ నెరవేర్చాలని డిమాండ్

డైనమిక్,కారంపూడి, అక్టోబర్ 11
కారంపూడి మండలం దాచేపల్లి, కారంపూడి పరిధులకు చెందిన రైతులు తమ భూములను తక్కువ ధరలకు శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీకి ఇచ్చి మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతులు శ్రీ సిమెంట్స్ ఫ్యాక్టరీ వద్ద ధర్నా కార్యక్రమానికి దిగారు.

**"ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చి మోసం చేశారు" – గోళ్ళ సురేష్ యాదవ్**

కారంపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్ మాట్లాడుతూ,
"ఫ్యాక్టరీ స్థాపన సమయంలో మాకు భూముల బదులుగా మా ప్రాంత యువతకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, తక్కువ రేట్లకు భూములు తీసుకున్నారు. కానీ, ఇప్పుడు పొరుగు రాష్ట్రాల నుండి మనుషులను తీసుకువచ్చి మమ్మల్ని విస్మరించారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని పలుమార్లు సంప్రదించినప్పటికీ స్పందన లేకపోవడం, పైగా ధర్నాకు వచ్చిన రైతులపై కేసులు పెట్టడం వంటి చర్యలు ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన తీవ్రంగా విమర్శించారు.

**"హామీ నెరవేర్చకపోతే మైనింగ్ అడ్డుకుంటాం"**

సురేష్ యాదవ్ హెచ్చరిస్తూ, "మా యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోతే మా భూముల్లో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలను అడ్డుకుంటాం" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పల్నాటి ప్రాంత శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి కూడా రైతుల తరఫున అనేకసార్లు ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడినా



ప్రయోజనం లేకపోయిందని పేర్కొన్నారు.

**విషయంపై జోక్యం చేసుకున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి**

రైతుల ఆందోళనపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పందించారు. ఆయన గురజాల ఆర్డీవో మురళీ కృష్ణకు ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చలు జరపాలని ఆదేశించారు. దీని ప్రకారం, కారంపూడి ఎమ్మార్వో వెంకటేశ్వర్లు నాయక్ రైతులను, ఫ్యాక్టరీ అధికారులను సంప్రదించారు. చర్చల అనంతరం ఫ్యాక్టరీ ప్రతినిధులు "ఈ నెలాఖరుకల్లా స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ నియామక ప్రక్రియను ప్రారంభిస్తాం" అని హామీ ఇచ్చారు.

**హామీతో ముగిసిన రైతుల ధర్నా**

ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన హామీ మేరకు, రైతుల తరఫున గోళ్ళ సురేష్ యాదవ్ రైతులను ఒప్పించి వంటావార్పు, ధర్నా కార్యక్రమాలను విరమించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# రేపు ఘనంగా ధన మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ దత్తాత్రేయ ప్రతిష్ట

**ధ్వజస్తంభం ప్రతిష్ఠకు చురుకుగా ఏర్పాట్లు**

**ధ్వజస్తంభం ప్రతిష్ఠాపనకు నిర్మిస్తున్న యాగశాలలో ఏర్పాటు చేసిన హెూమగుండాలు**

**డైనమిక్,కారంపూడి :** కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామ శివారులోని నల్లమల్ల అడవుల్లో స్వయంభువుగా వెలసిన శ్రీ ధన మల్లేశ్వర స్వామి వారి ధ్వజ స్తంభం, శ్రీ అవధూత వాయువు దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టను ఆదివారం ఉదయం 11:45నిముషాలకు పునః ప్రతిష్ఠిస్తున్నాట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. అవధూత దత్త పిటా శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారి అనుగ్రహంతో శ్రీ శ్రీ దత్త విజయానంద బాల స్వామీజీ స్వామివారి ఆశీస్సులతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులు పాటు నుండి నల్లమల అడవుల్లో స్వయంభూగా వెలసిన శ్రీ ధనమల్లేశ్వర స్వామి వారి ప్రాంగణంలోని యాగశాలలో 12 మంది అయ్యావారులతో ప్రత్యేక హెూమాలను జరిపిస్తున్నారు.





ధ్వజస్తంభం కర్రను ఇప్పటికే స్వామివారి ఆలయం వద్దకు చేర్చారు. అలాగే దత్తాత్రేయ స్వామి వారి విగ్రహాన్ని కూడా మండపం వద్దకు చేర్చి ప్రత్యేక పూజ కార్యక్రమం కూడా జరిపిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని భక్త ప్రజలందరూ స్వామి వారి పునఃప్రతిష్ట కార్యక్రమంలో భాగస్వామ్యం స్వామి వారి అనుగ్రహం పొంది.స్వామి వారి తీర్థ ప్రసాదములు సేకరించవలసిందిగా కోరారు. అనంతరం దేవాలయంలో భారీ ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఉద్యమం ఉధృతం చేయాలి: తిరుమలగిరి అశోక్

**బీసీలపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపు**



డైనమిక్,మిర్యాలగూడ
తెలంగాణ రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడలో కీలక నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన తెలిపారు ు"రాష్ట్ర రాజకీయ పార్టీలన్నీ బీసీలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే వాడుకుంటున్నాయి. కానీ, నిజమైన న్యాయం చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. బీసీలు ఇప్పటికీ అగ్రవర్ణ నాయకుల కాళ్ల దగ్గర బానిసలుగా జీవిస్తున్నారు. ఇది మన సమాజానికి అవమానం," అని ఆవేదన వ్యక్తం చేశారు.అశోక్ ఇంకా అన్నారు "రాజకీయాల్లో ఉన్న బీసీ నాయకులు కూడా న్యాయం కోసం ఎందుకు నోరు విప్పడం లేదు? ఇది విచారకరం. అగ్రవర్ణాలకు ఒక న్యాయం, బీసీలకు వేరే న్యాయం అనే పరిస్థితి నెలకొంది. న్యాయం చెప్పాల్సిన న్యాయస్థానాలే కూడా కొన్నిసార్లు అగ్రవర్ణాలకు అనుకూలంగా తీర్పులు ఇస్తున్నాయి. ఇది బాధాకరం," అని ఆయన అన్నారు.బీసీలు ఇకనైనా ఐక్యంగా ముందుకు వచ్చి రాజ్యాంగపరమైన హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "బీసీలకు మద్దతుగా ఏ రాజకీయ పార్టీ ముందుకు రాకుంటే, ఆ పార్టీని బీసీ వ్యతిరేక పార్టీగా బహిర్గతం చేస్తాం," అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జక్కా నాగేశ్వరరావు, సురేష్ యాదవ్, పట్టేటి రమేష్, సతీష్, రాజశేఖర్, వెంకట్, పురుషోత్తం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చల్ల శ్రీలతరెడ్డి

**పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు**



**డైనమిక్, సూర్యాపేట బ్యూరో** సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపింది.సూర్యాపేట పట్టణ కేంద్రానికి చెందిన తాళ్లగడ్డ వాస్తవ్యులు నూకల జ్యోతి - రాఘవరెడ్డి దంపతుల కుమారుడు శశికాంత్ రెడ్డి - దుర్గా భవానిల వివాహ మహెూత్సవంలో ఆమె పాల్గొంది. అనంతరం తుంగతుర్తి నియోజకవర్గం అర్వపల్లి మండల బీజేపీ నాయకులు మర్యాద సైదమ్మ - వెంకన్న యాదవ్ దంపతుల కుమారుడు అక్షిత్ కుమార్ యాదవ్ - శైలజ వివాహ వేడుకలో కూడా హాజరైంది. వధూవరులను ఆశీర్వదిస్తూ చల్ల శ్రీలతరెడ్డి వారికి ఉజ్వల భవిష్యత్తు కోరింది.కార్యక్రమాల్లో జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు కూర శంకర్, బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు తుక్కాని మన్మధరెడ్డి, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, తాళ్ల నరేందర్ రెడ్డి, దాసరి వెంకన్న, మెట్టు శ్రీనివాసరెడ్డి, ఫణి నాయుడు, ఉప్పలాచారి, వీరేంద్ర, జిన్న అశ్విన్, పాక వీరేష్, కీర్తి వెంకటేశ్వర్లు, వేముల సత్తయ్య, పృధ్వి, కుంభం గణేష్, రవి నాయక్, నరయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ నారీ సెల్ ఆధ్వర్యంలో మహిళా శిక్షణ కార్యక్రమం

**రీజినల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలతకు సర్టిఫికేట్ ప్రదానం**




**నేరేడు చర్ల, డైనమిక్** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నారీ సెల్ ఆధ్వర్యంలో శనివారం హైదారాబాద్ లకిడికపూల్ ఐసిఐ ఆఫీసులో మహిళా నాయకత్వం, నైపుణ్యాభివృద్ధి పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు తమ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమించి, స్వీయ అభివృద్ధితో పాటు



సమాజంలో ఇతర మహిళలకు మార్గదర్శకులుగా ఎలా నిలవాలన్న దానిపై శిక్షణ ఇవ్వబడింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రీజినల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత నైపుణ్య శిక్షణ పూర్తి చేసి ఇంపాక్ట్ నారీ సెల్ సర్టిఫికేట్ అందుకున్నారు.నేషనల్ అడ్వైజర్ నలిని మేడం మహిళల వ్యక్తిగత, సామాజిక పురోగతిపై సవివరంగా అవగాహన కల్పించారు. అలాగే భవిష్యత్తులో మహిళా శక్తీకరణ దిశగా నారీ సెల్ తీసుకోవాల్సిన కొత్త మార్గాలను సూచించారు.ఈ సందర్భంగా ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి మేడం, నేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ మమత మేడం, నారీ సెల్ డైరెక్టర్ తబిత మేడం, రీజనల్ డైరెక్టర్లు జగదీశ్వరి, సునీత, నవనీత, స్నేహ, శ్వేత, అపేక్ష, సుభాషిని, పుష్పలత, కోమల, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మహిళలు తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, సమాజంలో ఇతర మహిళలకు ప్రేరణగా నిలవాలని నిర్వాహకులు తెలిపారు.

# బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన తరువాతే ఎన్నికలు జరగాలి

**రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం చేయాలని పిలుపు**

**నల్లగొండలో బీసీ విద్యార్థి సంఘం పోస్టర్ ఆవిష్కరణ**

**దైనమిక్,నల్లగొండ బ్యూరో,అక్టోబర్ 11**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ నెల 14న జరగనున్న రాష్ట్రవ్యాప్త బంద్ పోస్టర్‌ను నల్లగొండలోని అమరవీరుల స్థూపం వద్ద ఆవిష్కరించారు.



**బంద్‌ను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలి**

ఈ సందర్భంగా మాట్లాడుతూ జనార్దన్ గౌడ్, బీసీలపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా ఈ బంద్ చరిత్రలో ఎప్పుడూ లేనంత భారీగా జరగాలని పిలుపునిచ్చారు. గ్రామాల స్థాయిలోనూ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం చట్ట సభల దాకా ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**హైకోర్టు నిర్ణయం దురదృష్టకరం**

హైకోర్టు ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత ఎన్నికలను ఆపడం సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకమని, ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది బీసీల ఆత్మగౌరవానికి తీవ్ర దెబ్బ అని అన్నారు.

**బీసీలకు వారి జనాభా మేర రిజర్వేషన్లు ఇవ్వాలి**

రాజ్యాంగంలోని 243(%ఐ%)(6) సెక్షన్ ప్రకారం రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గుర్తుచేశారు. రిజర్వేషన్లను 50 శాతం వరకు మాత్రమే పరిమితం చేయడం అన్యాయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఎంతమంది బీసీలు ఉన్నారో, అంతమేరకు రిజర్వేషన్లు ఇవ్వాలి” అని డిమాండ్ చేశారు.

**రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా రావాలి**

బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని, అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా ఒక వేదికపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాలు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు.

**ప్రముఖులు పాల్గొన్నారు**

ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండుచెరువు వెంకన్న గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు కన్నబోయిన రాజు యాదవ్, మార్గం సతీష్ కుమార్, గడగోజు విజయకుమార్, పట్టణ అధ్యక్షుడు చిన్నోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ బస్టాండ్ లో తిరగని ఫ్యాన్లు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



**దైనమిక్,కోదాడ** ఎండాకాలంతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. వేసవికాలంలో ఏ విదంగా ఉష్ణోగ్రతలు ఉన్నాయో,అదే మాదిరి ఈ సీజన్ లో కూడా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో కోదాడ డిపో బస్టాండ్ లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులకు చేదు అనుభవం ఎదురవుతున్నది. ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పై ఫ్యాన్లు కొన్నిచోట్ల తిరగకపోవడంతో, ఎండల ప్రభావం వలన ప్రయాణికులు ఉక్కపోతతో చాలా ఇబ్బంది పడుతున్నారు.

ఈ ప్రజా ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం,అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తుంటే, కోదాడ డిపో అధికారులు మాత్రం దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కోదాడ డిపో అధికారులు స్పందించి సకాలంలో ఫ్యాన్లు తిరిగేలా చేయాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

ఈ విషయం పై వివరణ కోసం కోదాడ డిపో మేనేజర్ కి ఫోన్ చేయగా స్పందించకపోవడం గమనార్హం.

# విజ్ఞాన్ యూనివర్సిటీలో 5జీ ల్యాబ్ ప్రారంభం

**దైనమిక్ ,గుంటూరు** చేబ్రోలు మండలం వడ్లమూడి వద్ద ఉన్న విజ్ఞాన్ యూనివర్సిటీలో భారత ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డీవోటీ) ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన 5జీ ల్యాబ్ %-% గ్లోబల్ డిజిటల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ ల్యాబ్‌ను బీఎస్ఎన్ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఏ. రాబర్ట్ జే రవి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5జీ ల్యాబ్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు 5జీ సాంకేతికతలలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడమే కాకుండా, విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, స్మార్ట్ సిటీస్, లాజిస్టిక్స్, ఈ%-%గవర్నెన్స్ వంటి కీలక రంగాలలో నవీన ఆవిష్కరణలు మరియు అనువర్తనాలను అభివృద్ధి చేసే దిశగా ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. ల్యాబ్‌లో పూర్తిస్థాయి 5జీ స్టాండలోన్ సెటప్ ఏర్పాటు చేయబడిందని, ఇందులో 5జీ సిమ్‌లు, డాంగిల్స్, ఐవోటీ గేట్‌వేలు, రౌటర్లు, అప్లికేషన్ సర్వర్లు మొదలైన పరికరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇవి విద్యార్థులు, పరిశోధకులు ప్రయోగాలు చేయడానికి, పరిశోధన నిర్వహించడానికి లైవ్ 5జీ వాతావరణం అందిస్తాయన్నారు. అంతేకాకుండా అకాడెమియా%-%ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు కి మద్దతు అందించబడుతుందన్నారు. అలాగే దేశం 6జీ సాంకేతికతకు సిద్ధమయ్యే దిశలో పునాది వేస్తుందని వెల్లడించారు. అదేవిధంగా, వర్చువల్ ల్యాబ్స్, ఆగ్మెంటెడ్ లెర్నింగ్, ఆన్‌లైన్ ప్రాక్టికల్స్ ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుభవించగలరని చెప్పారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన బీఎస్ఎన్ఎల్ ఏపీ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. శేషాచలం మాట్లాడుతూ 5జీ ల్యాబ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, విద్యార్థులు రియల్‌టైమ్‌లో కలిసి పనిచేసే అవకాశం లభిస్తుందని అన్నారు. ప్రాజెక్ట్ ఆధారిత లెర్నింగ్, లైవ్ డేటా అనలిటిక్స్ ద్వారా పరిశోధన మరింత బలోపేతం అవుతుందని వివరించారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు నూతన సాంకేతికతలలో ముందంజలో ఉండేందుకు ఈ 5జీ ల్యాబ్ ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. “ఇది పరిశోధన, ఆవిష్కరణ, పరిశ్రమ%-%విద్యా భాగస్వామ్యానికి కొత్త మార్గాలను తెరుస్తుంది. విద్యార్థులు, పరిశోధకులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని ఆయన పిలుపునిచ్చారు. విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ 2023 కేంద్ర బడ్జెట్‌లో చేసిన ప్రకటనకు అనుగుణంగా, భారత ప్రభుత్వ టెలికమ్యూనికేషన్స్ శాఖ దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యాసంస్థల్లో 100 “5జీ యూజ్ కేస్ ల్యాబ్స్” స్థాపించేందుకు ఒక దూరదృష్టి ప్రణాళికను ప్రారంభించిందన్నారు. భారత ప్రధానమంత్రి గారు 2023 అక్టోబర్ 27న ఇండియా మొబైల్ కాంగ్రెస్ సందర్భంగా ఈ జాబితాను ప్రకటించినప్పుడు, విజ్ఞాన్స్ వర్సిటీ ఈ 100 సంస్థలలో ఒకటిగా ఎంపిక కావడం విశేష గౌరవ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## అయ్యప్ప స్వామి అనుగ్రహం అందరికీ లభించాలి

**దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది**

**ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**




**దేవరకొండ, అక్టోబర్ 11 (దైనమిక్ న్యూస్)** ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి సేవా సదన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రవీంద్ర కుమార్ “దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగాలి” అని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మకాం చంద్రమౌళి, బొడ్డుపల్లి కృష్ణ, మాడం రాములు, నల్లగాసు సత్యనారాయణ, పగిడిమర్రి సతీష్, చేరుపల్లి జయలక్ష్మి, జనీబాబ, వాజిద్ టీ, వడత్య బాలు, పాత్లవత్ లక్ష్మణ్, వడత్య గణేష్, రాజు, మణి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణం 26వ వార్డులో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణి



**దైనమిక్,సూర్యాపేటబ్యూరో** ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని 26వ వార్డులో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు.తాజా మాజీ కౌన్సిలర్ నిమ్మల స్రవంతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయక ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రతి గడపకు బాకీ కార్డులు పంచి, ప్రజలకు కాంగ్రెస్ వైఫల్యాలను వివరించారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నల్లపార్టీ అప్పారావు, రేపల్లె రాజు, రేపల్లె ఉపేందర్, వట్టే లింగరాజు, యంజాల వెంకటేష్, వెంపటి శ్రీనివాస్, మంచికమిటీ శ్రీనివాస్, మన్నే మధు, ఆయుద్ పాష, సుదర్శన్, నాగరాజు, పవన్, మురళి తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జనసేన కోట చక్రాయపాలెం లో చిరంజీవి కమ్యూనిటీ హాల్‌ను

# ప్రారంభించిన కేంద్ర మంత్రి పెమ్మసాని...

**దైనమిక్,గుంటూరు** తెనాలి మండలంలోని చక్రాయపాలెంలో గల డా. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి కమ్యూనిటీ హాల్ ను స్థానిక ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ తో కలిసి గ్రామీణాభివృద్ధి, సమాచార శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు.

**జన సైనికుల కంచుకోట**

కూటమి ప్రభుత్వానికి రాచబాట వేసిన చక్రాయపాలెం అన్నదమ్ములకు, ఆక్క చెల్లెళ్ళకు హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ కేంద్ర మంత్రి పెమ్మసాని అన్నారు.ఎలక్షన్ సమయంలో నన్ను నమ్మి నాకు 97% ఓటింగ్ వేసిన చక్రాయపాలెం ప్రజల అభిమానం ఎప్పటికీ మరచిపోలేను. దశాబ్దం నాటి కల అయిన ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చాలా అద్భుతంగా ఉంది. అలాంటి ఈ



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కాంపౌండ్ వాల్ తో పాటు కిచెన్ నిర్మాణాలకు కావాల్సిన రూ. 13 లక్షల నిధులను ఎం .పి.ల్యాడ్స్ ద్వారా సమకూరుస్తానని నేను ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాను. మిగిలినవి నేను, మనోహర్ గల సమన్వయం చేసుకుని పూర్తి చేయించే బాధ్యత తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అలాగే ఈ నిర్మాణానికి సహకారం అందించిన పద్మ విభూషణ్ చిరంజీవి, ఎంపీ వల్లభనేని బాలశౌరి , అవంతి శ్రీనివాస్ కి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు 5-6 గ్రామాలకు మధ్యన ఉండి, దాదాపు 20 -25 వేల మంది ప్రజలకు ఉపయోగపడేలా ఉన్న ఈ నిర్మాణం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. మీ అందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి , టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య , సర్పంచ్ నరాల శెట్టి పుట్లమ్మ , ఎం పి టి సి అమ్మిశెట్టి హరికృష్ణ , ఏ పి కార్పొరేషన్ డైరెక్టర్ దివ్వెల మధుబాబు గ, మాజీ సర్పంచ్ చందు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ జోన్స్ స్కూల్ విద్యార్థులకు గర్వకర విజయం

**దైనమిక్,కారంపూడి** కారంపూడి పట్టణంలోని ఎస్టీ జోన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నుండి అండర్ 14, 17 కేటగిరీలకు 18 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ఎంపిక ఈనెల 17, 18న గురజాల డివిజన్ స్థాయిలో జరగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలోని పోటీలకు సంబంధించినది.ప్రిన్సిపల్ బినోం, ఫాదర్ మర్రి. అనిల్ కుమార్ ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు. ఫాదర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, “చదువు మాత్రమే కాకుండా, క్రీడలకు కూడా పెద్ద ప్రాధాన్యత ఇవ్వడం వలన విద్యార్థులు ఈ స్థాయికి చేరుతున్నారు. ఎస్టీ జోన్స్ హైస్కూల్ కు మండలంలో ప్రత్యేక గుర్తింపు ఉంది” అన్నారు.అందులోనూ పీట్స్ నేనావత్ శివకృష్ణ నాయక్, ఉపాధ్యాయులు నందిని తదితరులు కూడా విద్యార్థులను అభినందించారు. స్కూల్ నుండి ఇలాంటి గెలుపు సాధించడం విద్యార్థుల, ఉపాధ్యాయులందరికీ గర్వకరమైన క్షణం గా భావిస్తున్నారు.



## పారదర్శకంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక

**దైనమిక్,నల్లగొండబ్యూరో,అక్టోబర్ 11** నల్లగొండ జిల్లాలో డిసిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని ఎన్నిక పారదర్శకంగా, ప్రజాస్వామ్య విధానంలో నిర్వహిస్తామని ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ విశ్వరంజన్ మహంతి తెలిపారు. విశ్వరంజన్ మహంతి తెలిపినట్టు, ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటారు. తొలి సమావేశం నల్గొండ నియోజకవర్గంలో నిర్వహించబడింది. అధ్యక్షుని నియామకం తర్వాత బ్లాక్, మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ కార్యకర్తల ఎంపిక కూడా కొనసాగుతుంది.

జిల్లా అబ్జర్వర్ సంపత్ కుమార్ ప్రకారం, దేశ చరిత్రలో తొలి సారి కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులను పారదర్శకంగా, ప్రజాస్వామ్య విధానంలో ఎంపిక చేస్తోంది. తెలంగాణలోని 33 జిల్లాల్లో ఈ సమావేశాలు జరుగుతున్నాయి.

పార్టీ కాంక్షలు

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పేర్కొన్నారు, పార్టీ కష్టపడిన, సమన్వయపూర్వక వ్యక్తికి అధ్యక్ష పదవి ఇవ్వబడుతుందని, అందరి అభిప్రాయాలను గణనలోకి తీసుకుంటామని చెప్పారు.

గుమ్ముల మోహన్ రెడ్డి మద్దతు

నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి డిసిసి అధ్యక్షునిగా ప్రతిపాదితులు.




మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ తదితరులు వినతిపత్రాలు అందజేశారు. ఇతర అభ్యర్థులుగా పున్న కైలాస్ నేత, కొండేటి మల్లయ్య, దైద రవీందర్ ఉన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు

సేవాదళ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షులు, మాజీ జడ్పిటిసిలు, టిపిసిసి నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నేతలు, మరియు వివిధ స్థాయి పార్టీ కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ దిశానిర్దేశం ప్రకారం, డిసిసి అధ్యక్షుని ఎంపిక పారదర్శకంగా, ప్రజాస్వామ్య విధానంలో, పార్టీ కార్యకర్తల అభిప్రాయాల ఆధారంగా జరుగుతుందని స్పష్టం చేశారు.

# భారతదేశం బలమైన భవిష్యత్తు రైతు చేతుల్లోనే ఉంది...





**ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్రోటీన్ అవసరాలను తీర్చడంలో భారతదేశం కీలక పాత్ర పోషించనుంది...**

**పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, దేశాన్ని ఆహార భద్రతలో స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రధాని మోదీ లక్ష్యం...**

**ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పీఎం ధన్ ధాన్య యోజన %-% పప్పుధాన్య ఆత్మనిర్భరత మిషన్ ప్రారంభంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**డైనమిక్, ఏపీ బ్యూరో** రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అని , కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని డబల్ ఇంజన్ సర్కార్ రైతులకు మేలు చేసే కార్యక్రమాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం గుంటూరు లాంలోని ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం కృష్ణా అడిటోరియంలో న్యూడిల్లీ నుంచి ప్రధాని నరేంద్రమోదీ పీఎం ధన్ %-% ధాన్య కృషి యోజన మరియు పప్పు ధాన్య ఆత్మ నిర్భరత మిషన్ ప్రారంభోత్సవ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పీఎం ధన్ ధాన్య యోజన రైతుల ఆర్థిక శక్తివంతతకు దారితీస్తుందని, పప్పుధాన్య ఆత్మనిర్భరత మిషన్ ప్రోటీన్ భద్రతలో స్వయం సమృద్ధి దిశగా పెద్ద అడుగు అని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా రూ. 42,000 కోట్ల విలువైన వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక తదితర అనుబంధ రంగాలకు చెందిన ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా పీఎం ధన్ %-% ధాన్య కృషి యోజన ద్వారా దేశంలో 100 జిల్లాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి రైతులకు కేంద్ర ప్రభుత్వం 30 పథకాల ద్వారా ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని, పంటల వైవిధ్యంతో రైతుల ఆదాయం రెట్టింపు లక్ష్యం అని, ప్రధాని మోదీ దృష్టిలో ప్రతి రైతు సమృద్ధి భవిష్యత్తు చిహ్నం అని చెప్పారు. పీఎం ధన్ %-% ధాన్య కృషి యోజనలో రాష్ట్రంలో ఎంపికైన అల్లూరి సీతారామరాజు, అనంతపురం, శ్రీ సత్య సాయి, అన్నమయ్య జిల్లాలలో రానున్న ఆరు సంవత్సరాలు అవస్థాపన సౌకర్యాలపై దృష్టిపెట్టి వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉత్పత్తుల పెంపు, నాణ్యతపై దృష్టి, పంట అనంతరం నష్టాలు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా వివిధ పథకాల ద్వారా ప్రోత్సాహం అందిస్తారు అన్నారు. పప్పు ధాన్యాల ఉత్పత్తి-ఉత్పాదక పెంచటంపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటారు అని తెలిపారు. దేశంలో ఆహార ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆహార అలవాట్లు మారిన నేపథ్యంలో ప్రోటీన్ తో కూడిన పప్పు ధాన్యాలను ప్రజలకు అందచేయటానికి పప్పుధాన్యాల మిషన్ ద్వారా పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించనున్నారన్నారు.


**చివర గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది...**

రైతులు సాగుచేసిన పప్పు ధాన్యాలను చివర గింజ వరకు మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు అధిక దిగుబడి విత్తనాలు, ఆధునిక సాంకేతిక సాయం, మార్కెట్ అనుసంధానం లభించనుందని అన్నారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలనే సంకల్పంతో ఈ పథకాలు ప్రారంభించారని తెలిపారు. పంట నష్టాలకు భరోసా %-% మార్కెట్ సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రైతులు పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతులను ఆనందంగా ఉంచడానికి అన్ని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి ముందుకు వెళుతున్నాం అన్నారు. రైతులు ఇబ్బంది పడకూడదని బర్లీ పొగాకును రూ.270 కోట్ల తో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయటం జరిగిందని, మామిడి ,కోకో , ఉల్లి ని మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు మేలు చేసిందన్నారు. రైతుల నుంచి సీసీఐ ద్వారా సక్రమంగా పత్తి కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

**పంటల మార్పుకు రైతులు ముందుకు రావాలి...**

రైతులు ఒకే విధమైన పంటలను సాగు చేయకుండా ప్రకృతి సాగు పద్ధతులను అవలంబించాలన్నారు. విదేశాలకు ఎగుమతులకు వీలుగా పంట ఉత్పత్తుల్లో నాణ్యతను పెంపొందించే సాగు విధానాలను పాటించాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెండింతలు చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ అవసరమైన పూర్తి సహాయ సహకారాలను నిరంతరం అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రతి ఎకరా రైతు ధనవంతుడవ్వాలని, ధాన్య పంటలతో పాటు పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచి, దేశాన్ని ఆహార భద్రతలో స్వావలంబన దిశగా తీసుకెళ్లడం ప్రధాని గారి లక్ష్యం అని మంత్రి అన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, పంటల వైవిధ్యాన్ని పెంచి, ఆదాయాలను రెట్టింపు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రైతు కష్టానికి గౌరవం ఇవ్వడం, మార్కెట్ సదుపాయాలు కల్పించడం, పంట నష్టాలకు భరోసా ఇవ్వడం ఇవన్నీ మా ప్రభుత్వ ప్రాధాన్యతలు అని తెలిపారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రైతును రాజుగా చేయాలని గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు అందించడంతో పాటు సకాలంలో ఎరువులు విత్తనాలను పంపిణీ చేస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సమర్థవంతంగా పనిచేస్తున్నారన్నారు. రైతు కుటుంబ ఆదాయాన్ని రెండింతలు చేసేలా 2047 విజన్ విజన్ లో భాగంగా 360 డిగ్రీలో రైతులకు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రధానమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఎక్స్అఫిషియో సెక్రటరీ బి రాజశేఖర్, ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామంజనేయులు, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి డా.ఆర్.శారద జయలక్ష్మి దేవి , పౌర సరఫరాల సంస్థ వీసీ అండ్ యండీ ఎస్.ఢిల్లీ రావు , వ్యవసాయ శాఖ డైరెక్టర్ డా.మనజీర్ జిలానీ సామూన్ , సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఏ.పీ సీడ్స్ డైరెక్టర్ సతీష్ , పీషరీస్ కమిషనర్ రవి శంకర్ నాయక్ , ఆర్ వై ఎస్ ఎస్ సీఈఓ వై.రామారావు , ఉద్యాన శాఖ ఎడిహెచ్ సి.వి. హరినాథ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర రావు, ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ జేడీఏ సత్యనారాయణ , ఏ.పి.సి ఎన్ ఎఫ్ పీడీ రాజకుమారి, వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారులు , ఆచార్య ఎన్జీ రంగా విశ్వ విద్యాలయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లో రైతు బజార్. మేయర్ నాని...



**డైనమిక్,గుంటూరు** గుంటూరు నగర ప్రజల సౌకర్యార్థం బృందావన్ గార్డెన్స్ కుందుల రోడ్డు లో అధునాతన వసతులతో కూడిన రైతు బజార్ నిర్మాణం జరగనున్నదని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శనివారం మార్కెటింగ్ శాఖ, నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి బృందావన్ గార్డెన్స్ లోని కుందుల రోడ్డు నందలి రైతు బజార్ ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బృందావన్ గార్డెన్స్ లోని కుందుల రోడ్డు నందు రైతు బజార్ నిర్మాణానికి నగర పాలక సంస్థ స్థలాన్ని కేటాయింపు ప్రక్రియ పూర్తి అయిందని, సదరు రైతు బజార్ నిర్మాణానికి ఇప్పటికే మార్కెటింగ్ శాఖ వారు నిధులు మజూరు చేయుట కూడా జరిగిందని, కావున రైతు బజార్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అంతేకాక నిర్మించబోయే రైతు బజార్ ని ఆధునిక వసతులతో సెల్లార్ పార్కింగ్ తో కూడి 2 అంతస్తులు ఉండేలా విశాలంగా షాప్ లు ఉండేలా నిర్మాణం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సదరు రైతు బజార్ నిర్మాణం ప్రాంతంలో నగర పాలక సంస్థ స్థల సర్వే సమగ్రంగా చేపట్టి, ఆక్రమణలు గుర్తిస్తే చట్టప్రకారం తొలగించాలని సిటి ప్లానర్, సర్వేయర్లను ఆదేశించారు. రైతు బజార్ వెలుపల రోడ్డు మీద ట్రాఫిక్ కి అవరోధంగా ఏ విధమైన ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపి రెహ్మాన్, మార్కెటింగ్ శాఖ ఏడి సత్యనారాయణ చౌదరి, కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్ ఇతర అధికారులు సిబ్బంది, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిస్ ఇండియా అమూల్య ప్రియదర్శిని సన్మానం

**ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణకు జాతీయ గుర్తింపు**



**డైనమిక్, సత్తెనపల్లి** సత్తెనపల్లి ప్రాంతంలో శనివారం సాయంత్రం ఘనంగా మిస్ ఇండియా అవార్డు వేదికగా ఘనమైన సన్మానం జరిగింది. పొట్టి శ్రీరాములు పార్క్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మిస్ ఇండియా మూడో స్థానాన్ని దక్కించుకున్న అమూల్య ప్రియదర్శిని ప్రధాన అతిథిగా నిలిచారు.

ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా సాధించిన విజయమే నిదర్శనం

పలువురు ప్రసిద్ధ వ్యక్తులు, స్థానికులు ఆమె ప్రతిభను ప్రశంసిస్తూ, ఎలాంటి ప్రత్యేక పరిస్థితులు లేకపోయినా క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. ప్రత్యేకంగా, నేటి యువతకు అమూల్య ప్రియదర్శిని అవకాశం మరియు కృషి కలపడం ద్వారా లక్ష్యాలను సాధించగలమని సూచన చేశారు.

స్థానిక నేతలు, అధికారులు ఘనంగా సన్మానం

కార్యక్రమంలో రాష్ట్ర అగ్నిమాపక శాఖ అధికారి కాపు సత్యనారాయణ, చిలుకా రమేష్, శైలజా, బీడీయర్, కాపుగంటి రత్తయ్య, పోతులూరయ్య, రాజవరపు శివ నాగేశ్వరరావు, జొన్నలగడ్డ విజయ్ కుమార్, సుబ్బారావు, దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, అనుమోలు జయరామ్, దివ్వెల శ్రీనివాసరావు, ఈ.ఏడుకొండలు, కొరబండి అంథోని, రవి త్రిపురమల్లు తదితరులు పాల్గొని ఆమెను ఘనంగా సన్మానించారు.

యువతకు స్ఫూర్తి కలిగించే సందేశం

అమూల్య ప్రియదర్శిని సాధనను యువతకు ఒక ఉదాహరణగా నిలిపి, క్రమశిక్షణతో లక్ష్యాలను చేరుకోవచ్చని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం స్థానికులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## సూర్యాపేటలో ఆర్ఎస్ఎస్ ఘన మార్చ్

**దేశభక్తి నినాదాలతో నగరం మార్మోగింది**



**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** సూర్యాపేట నగర కేంద్రంలోని ప్రధాన వీధుల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా దేశభక్తి మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి పాల్గొన్నారు.

**స్వయం సేవకుల క్రమశిక్షణా ప్రదర్శన**

స్వయం సేవకులు క్రమశిక్షణతో అడుగులు వేస్తూ, దేశభక్తి నినాదాలతో వీధులను మార్మోగించారు. వీరిపై స్థానిక ప్రజలు పూల వర్షం కురిపించి తమ దేశప్రేమ, భక్తిని వ్యక్తపరిచారు. ఆర్ఎస్ఎస్ ప్రముఖులు మాట్లాడుతూ, దేశ సేవే ధర్మమని పిలుపునిచ్చి, సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడంలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. యువత దేశాభివృద్ధికి ముందుకు రావాలని, సేవా మిషన్‌లో భాగమై సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అలాగే ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా మార్చ్‌ను విజయవంతం చేశారు.

## ఆర్‌సీయూఎన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్‌గా పరమేశ్వరరావు...



**డైనమిక్, ఎపి బ్యూరో** మంగళగిరికి చెందిన రామనాథం పరమేశ్వర రావు ఐక్యరాజ్య సమితి రిసోర్స్ సెంటర్(ఆర్‌సీయూఎన్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియామించారు. ఈ మేరకు గౌహతిలోని రిసోర్స్ సెంటర్ కార్యాలయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అశ్విని కుమార్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కార్పోరేషన్ బ్యాంకు ఛీఫ్ మేనేజర్‌గా పదవీ విరమణ చేసిన పరమేశ్వర రావు సమాజ సేవకే అంకితమయ్యారు. ప్రస్తుతం దక్షిణ భారతదేశ యూనెస్కో క్లబ్స్ ఫెడరేషన్ ప్రాంతీయ కోఆర్డినేటర్ గా, ఆల్ ఇండియా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఓబీసీ ఉద్యోగుల సంఘానికి సలహాదారుగా వ్యవహరిస్తున్న పరమేశ్వరరావు గత 28 సంవత్సరంలు గా యూనెస్కో క్లబ్స్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్నారు. విద్య, సైన్స్, సాంస్కృతిక, మహిళా సాధికారత రంగాలలో ఆయన నిరంతరం కృషి చేస్తూ, మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. బ్యాంకు, రాష్ట్ర ప్రభుత్వం, జాతీయ స్థాయిలో ఆయన అనేక అవార్డులు అందుకున్నారు. ఐక్యరాజ్య సమితి రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఆయన రాష్ట్రంలోని యూనివర్సిటీ, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఐక్యరాజ్యసమితి(యూఎన్ఓ), యూనెస్కో .. వంటి అంతర్ జాతీయ సంస్థల సమాచారాన్ని అందచేస్తారు. ఈ సందర్భంగా పరమేశ్వర రావును పలువురు ప్రముఖులు, విద్యావేత్త లు, యూనెస్కో క్లబ్స్ నాయకులు , బ్యాంకు అధికారులు, సామాజిక కార్యకర్తలు అభినందించారు.

## ఆటో డ్రైవర్ కల నెరవేరింది

**సొంత నగదుతో కొత్త ఆటో కొనిచ్చిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు**

**డైనమిక్,నరసరావుపేట**



నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరోసారి పేదల జీవితాల్లో వెలుగులు నింపారు. శనివారం ఒక సామాన్య ఆటో డ్రైవర్ అయిన ఆవుల సుబ్బారావు తన ఆర్థిక ఇబ్బందులను తీర్చాలని ఎమ్మెల్యే ని కలిసి వేడుకున్నారు. సుబ్బారావు, నరసరావుపేటలోని ఒకటో వార్డ్ నివాసి, సొంత ఆటో లేక కుటుంబ పోషణకు ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. సుబ్బారావు విన్నపాన్ని ఆలకించిన ఎమ్మెల్యే , వెంటనే స్పందించి తన సొంత ఆర్థిక వనరులతో కొత్త ఆటో కొనుగోలు చేయించారు. ఆసుపత్రి ముందు జరిగిన ఈ ఘటనలో, ఎమ్మెల్యే స్వయంగా సుబ్బారావుకు ఆటో అందజేశారు. ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్న సుబ్బారావు ఎమ్మెల్యే కి నమస్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అరవింద బాబు గుంటూరు రోడ్డుపై సుబ్బారావుతో కలిసి ఆటో నడిపి, ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న కష్టనష్టాలను స్వయంగా అర్థం చేసుకున్నారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణల కారణంగా ఆటోల ధరలు తగ్గిన నేపథ్యంలో ఈ సహాయం సాధ్యమైందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులు జీవితాల్లో వెలుగులు నింపుతాయి...

**ఎం. పి. శ్రీ కృష్ణ దేవరాయలు...**



**డైనమిక్,గుంటూరు** చదువులు చదువుకోవాలి... ఉన్నత స్థానానికి ఎదగాలి అన్న లక్ష్యం తో విద్యార్థిని,విద్యార్థులు చదువుకోవాలని నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. శనివారం గుంటూరు, బ్రాడీపేటలోని శారదానికేతనం విద్యా సంస్థల్లో అదనపు గదుల నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమానికి నరసరావుపేట ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు హాజరయ్యారు. 103 ఏళ్ల క్రితం ఉన్నవ లక్ష్మీనారాయణ దంపతులు చదువు విలువ తెలుసుకొని ఏర్పాటు చేసిన ఈ సంస్థ ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు పరిచిందన్నారు. కేవలం ప్రైవేట్ పాఠశాలలే కాదు, శారదానికేతనం లాంటి ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు ఎందరో ఘనులను తీర్చిదిద్దాయని ప్రైవేట్ పాఠశాల లో కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ఉన్నత స్థాయిలో ఎదిగారన్నారు.ప్రభుత్వం . పాఠశాల ల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోంటుందన్నారు.దాతలు కూడా ముందుకు రావడం అభినందనీయమనీ ఎం పి శ్రీ కృష్ణ దేవరాయలు అన్నారు. ఉన్నం లక్ష్మీ నారాయణ దంపతుల స్ఫూర్తి నీ కొనసాగించాలన్నారు. ఈ కార్య క్రమంలో వి. లక్ష్మణ రెడ్డి, పెనుగొండ లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట కొత్త జిల్లా గ్రంథాలయ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే పర్యవేక్షణ



**డైనమిక్,సూర్యాపేట బ్యూరో** సూర్యాపేట జిల్లా విద్యావిభాగం మరియు సాంస్కృతిక అభివృద్ధి పరంగా సూర్యాపేటలోని జిల్లా గ్రంథాలయానికి కొత్త భవనం నిర్మాణం మొదలుపెట్టబోతోంది. ఈ విషయాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ విద్యార్థులు, పఠన ప్రేమికులు సౌకర్యంగా గ్రంథాలయ సేవలను పొందేలా రూ. 1.30 కోట్ల విలువైన నూతన భవనం నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఎమెల్యే పద్మావతి రెడ్డి భవన నిర్మాణానికి ఉపయోగపడే స్థలాన్ని పరిశీలించి, భవనం నిర్మాణం సకాలంలో పూర్తి కావడానికి అన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కొత్త భవనం పూర్తి అయిన తర్వాత, సాంకేతిక సౌకర్యాలతో సముపాయంగా గ్రంథాలయ సేవలు అందించబడనున్నాయి. జిల్లా పరిష్కారంలో గణనీయమైన మార్పు: కొత్త భవనం విద్యార్థులు, పాఠకుల కోసం సౌకర్యవంతమైన పఠన వాతావరణాన్ని అందించనుందని అధికారులు తెలిపారు. అదనంగా, నూతన సాంకేతిక సౌకర్యాలు, పుస్తకాల నిల్వ కోసం ఆధునిక శెల్వింగ్, చదివే ప్రదేశాల ఏర్పాటు ఈ భవన నిర్మాణంలో భాగమవుతాయి. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సూచన మేరకు, నిర్మాణ పనులు సోమవారం నుండి వేగవంతంగా ప్రారంభం కానున్నాయి, తద్వారా తక్షణమే ప్రజలకు సౌకర్యాలు అందించగలగటం లక్ష్యం అని అన్నారు